తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
హైదరాబాద్ - రంగారెడ్డి
మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్
ఆదివారం
17 ఆగస్టు 2023
Follow :



# అధిక వడ్డీ ఆశతో రూ.20 కోట్ల మోసం..
## 170 మంది బాధితులు



**మల్కాజిగిరి, ఆగస్టు 16:** బ్యాంకుల కంటే ఎక్కువ వడ్డీ ఇస్తామని నమ్మించి, దాదాపు రూ.20 కోట్లతో దంపతులు మోసం చేశారు. మల్కాజిగిరి పోలీస్ స్టేషన్ పరిధిలో ఈ ఘటన జరిగింది. బాధితుల కథనం ప్రకారం, సైనిక్‌పురికి చెందిన దినేష్ పాణ్యం, కవితా పాణ్యం దంపతులు తమ ఇద్దరు పిల్లలు అమెరికాలో ఉంటున్నారని, సైనిక్‌పురిలో కార్యాలయం ఏర్పాటు చేసి కవిత సైకాలజిస్ట్‌గా చలామణి అయ్యారు. వృద్ధులు, విశ్రాంత ఉద్యోగులు, సాఫ్ట్‌వేర్ ఉద్యోగులను మాయమాటలతో ఆకర్షించి, బ్యాంకుల కంటే అధిక వడ్డీ ఇస్తామని చెప్పి డబ్బులు వసూలు చేశారు. మొదట నెలవారీ వడ్డీ ఖాతాల్లో జమ చేయడంతో బాధితులకు నమ్మకం కలిగింది. దినేష్ పాణ్యం షేర్ మార్కెట్‌లో పెట్టుబడులు పెట్టి మంచి లాభాలు వస్తున్నాయని నమ్మించి, 170 మంది నుంచి రూ.20 కోట్లు సేకరించాడు. కానీ, గత కొన్ని నెలలుగా వడ్డీ జమ కాకపోవడం, కార్యాలయం తెరవకపోవడంతో బాధితులకు అనుమానం వచ్చింది. గత నెల 2న కుషాయిగూడ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కవితా పాణ్యంను సంప్రదించ గా, ఆమె దినేష్‌తో తనకు సంబంధం లేదని, విడాకుల కేసు వేశానని చెప్పడంతో బాధితులు ఆశ్చర్యపోయారు. బాధితులైన జగన్నాథరావు, రవి, శ్రీధర్, సతీశ్, సుధాకర్, ఫణి, సూర్యనారాయణలు ప్రభుత్వం తమకు న్యాయం చేయాలని కోరారు.

### అటల్ బిహారీ వాజ్‌పేయి వర్ధంతి సందర్భంగా
# ఘట్కేసర్‌లో బీజేపీ నాయకుల ఘన నివాళి



**ఘట్కేసర్, ఆగస్టు 16 జనంసాక్షి :** మేడ్చల్ జిల్లా ఘట్కేసర్‌లో శనివారం భారతరత్న, మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి వర్ధంతి సందర్భంగా బీజేపీ నాయకులు ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కాంటెస్టెడ్ ఎమ్మెల్యే, మాజీ ఎంపీపీ, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఏనుగు సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ, వాజ్‌పేయి తన సిద్ధాంతాలకు చివరి వరకూ కట్టుబడిన మహనీయుడని కొనియాడారు. ఆయన కష్టాలను ఓర్పుతో ఎదుర్కొని, అద్భుతమైన దార్శనికతను ప్రదర్శించారని, ఆర్థిక, మౌలిక సంస్కరణలతో దేశ రూపురేఖలను మార్చిన ఘనత ఆయనదేనని అన్నారు. వాజ్‌పేయి దూరదృష్టి కారణంగా వికసిత్ భారత్‌కు పటిష్టమైన పునాది ఏర్పడిందని, ఆయన పార్లమెంట్‌లోనూ, బయటా తన ప్రసంగాలతో అందరినీ ఆకర్షించారని తెలిపారు. ప్రధానిగా ఆయన చేసిన సేవలను స్మరించుకోవాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు పవన్ రెడ్డి, మేడ్చల్ జిల్లా అధికార ప్రతినిధి జైపాల్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యుడు శాడగొండ కరుణాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# కోకాపేట హరే రామ హరే కృష్ణ మూమెంట్ ఆధ్వర్యంలో శ్రీకృష్ణునికి పూజలు

**భగవద్గీత పఠనం సర్వ మానవాళికి శ్రేయస్కరం : కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి**

**రాజేంద్రనగర్,ఆగస్టు16(జనం సాక్షి) :** భగవద్గీత పఠనం సర్వ మానవాళికి శ్రేయస్కరమని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం శ్రీ కృష్ణాష్టమి జన్మాష్టమి సందర్భంగా నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని కోకాపేట హరే రామ హరే కృష్ణ మూమెంట్ ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా హాజరై శ్రీకృష్ణుని విగ్రహానికి పాలాభిషేకం చేసి, ఆలయ పండితుల మంత్రోచ్ఛారణ లతో పూజలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి యాంత్రిక జీవన శైలిలో మానవుడు నిత్యం సమస్యలతో బాధపడుతూ నిరీక్షణ చెందే కన్నా శ్రీకృష్ణుడు చూపిన జ్ఞానోపదేశమైన భగవద్గీత నిత్యం పఠిస్తూ ధర్మ మార్గంలో పయనించి జీవితం సార్థకం చేసుకోవాలని ఆయన సూచించారు. అనంతరం ఆధునిక హంగులతో నిర్మిస్తున్న దేవాలయ నిర్మాణానికి తన హస్తాలతో ముడి పదార్థం వేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అంజన్ కుమార్ గౌడ్, ఓబీసీ మోర్చా అధ్యక్షుడు లక్ష్మీనారాయణ, మణికొండ మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ నరేందర్ రెడ్డి, కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి, నాయకులు నగేష్, మల్లారెడ్డి, కొమురయ్య, మల్లేష్ యాదవ్ రవికాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నేడు క్రెడాయ్ ముగింపు

**సిటీబ్యూరో, ఆగస్టు 16:** హైటెక్స్ వేదికగా నిర్వహిస్తున్న క్రెడాయ్ హైదరాబాద్ ప్రాపర్టీ షోలో రెండో రోజు శనివారం నగరవాసులు తరలివచ్చారు. తమ కలల సౌధాలను ఎంపిక చేసుకునేందుకు ఆసక్తి చూపించారు. ముఖ్యంగా శివారు ప్రాంతాల్లో కొత్తగా అందుబాటులోకి వస్తున్న ప్రాజెక్టులకు కొనుగోలుదారుల ఆసక్తి చూపించారు. ఇక ధరలు కాస్త ఎక్కువ ఉండటంతో రెడీ టూ మూవ్ ప్రాజెక్టుల కంటే నిర్మాణ దశలోనే ఉన్న ప్రాజెక్టులే ఫస్ట్ హోమ్ బయ్యర్లు ఎక్కువ ప్రాధాన్యతని స్తున్నారని పలు నిర్మాణ సంస్థల ప్రతినిధులు పేర్కొన్నారు. హైదరాబాద్‌లో పెట్టుబడికి ఇదొక గేట్ వేగా నిలుస్తుందన్నారు. కాగా ఆదివారంతో రియాల్టీ ప్రదర్శన ముగియనున్నది. చివరి రోజు కావడంతో ప్రత్యేక ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. సందర్శకులకు అనువుగా ఉండేలా ఫుడ్ కోర్టులు, ఇంటరాక్టివ్ సెషన్లు, ప్రత్యేక సదస్సులను నిర్వహిస్తున్నట్లు క్రెడాయ్ హైదరాబాద్ ప్రతినిధులు పేర్కొన్నారు.

# ఘనంగా ఘట్కేసర్‌లో శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు



**ఘట్కేసర్, ఆగస్టు 16 జనంసాక్షి :** మేడ్చల్ జిల్లా ఘట్కేసర్‌లో శ్రీ కృష్ణ జన్మాష్టమి సందర్భంగా ఘట్కేసర్ యాదవ సంఘం అధ్యక్షులు రాజబోయిన యాదగిరి యాదవ్ ఆధ్వర్యంలో జన్మాష్టమి వేడుకలు, ఉట్ల కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఛైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్, మాజీ సర్పంచ్ అబ్బసాని యాదగిరి యాదవ్ పాల్గొన్నారు. మాజీ ఛైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ మాట్లాడుతూ, శ్రావణమాసంలో వచ్చే కృష్ణాష్టమి పండగకు విశిష్ట ప్రాధాన్యం ఉందని, శ్రీ మహావిష్ణువు ఎనిమిదవ అవతారమైన శ్రీకృష్ణుని జన్మదినాన్ని జన్మాష్టమి, గోకులాష్టమి లేదా ఉట్ల పండగగా జరుపుకుంటామన్నారు. ఈ రోజు భక్తులు పగలంతా ఉపవాసం ఉండి, సాయంత్రం శ్రీకృష్ణుని పూజిస్తారని, శ్రావణ మాసంలో లభించే పళ్ళు, అటుకులు, బెల్లం కలిపిన వెన్న, పెరుగు, మీగడలను నైవేద్యంగా సమర్పిస్తారని తెలిపారు. ఊయల కట్టి శ్రీకృష్ణ విగ్రహాన్ని ఊపుతూ పాటలు, కీర్తనలు ఆలపిస్తూ, ఊరి వీధుల్లో ఉట్లు కట్టి పోటీలు నిర్వహిస్తారని, అందుకే దీనిని ఉట్ల తిరునాళ్ళు అని కూడా పిలుస్తారన్నారు. శ్రావణ బహుళ అష్టమి రోజు రోహిణి నక్షత్రంలో శ్రీకృష్ణుడు జన్మించాడని, ఈ రోజు ఉదయం అభ్యంగన స్నానం చేసి, గుమ్మానికి తోరణాలు, గడపకు పసుపు-కుంకుమలు, పూజగదిలో ముగ్గులు వేసి, బాలకృష్ణుని పాదముద్రలను ముగ్గుతో గీసి పూజకు సిద్ధం కావాలని, మధ్యాహ్నం 12 గంటలకు పూజ ప్రారంభించడం ఆనవాయితీ అని వివరించారు.

ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు రామకృష్ణ యాదవ్, ప్రధాన కార్యదర్శి గాజుల వీరేందర్ యాదవ్, చిత్తరి యాదవ్, సత్యనారాయణ యాదవ్, అబ్బసాని ఆంజనేయులు యాదవ్, వర్కింగ్ అధ్యక్షులు లంబ రాములు యాదవ్, పొన్నయ్య యాదవ్, ఉల్లి ఆంజనేయులు యాదవ్, ఉపాధ్యక్షులు లంబ శ్రీనివాస్ యాదవ్, మామిండ్ల యాదగిరి యాదవ్, గాజుల లక్ష్మణ్ యాదవ్, అబ్బసాని రవి యాదవ్, నుచ్చు మల్లేష్ యాదవ్, మేకల జగన్ యాదవ్, బత్తుల నరేష్ యాదవ్, మనుక కుమార్ యాదవ్, మనుక శివ కుమార్ యాదవ్, సభ్యులు దాసరి గణేష్ యాదవ్, కన్నె శంకర్ యాదవ్, వేల్పుల కుమార్, బోయిని శ్రీనివాస్ యాదవ్, లంబా హరినాథ్ యాదవ్, అందెలా అభిలాష్ యాదవ్, వేల్పుల కరుణాకర్ యాదవ్, గోదా లక్ష్మణ్ యాదవ్, శివ యాదవ్, లింగం యాదవ్, నర్సింగ్ యాదవ్, కిరణ్ కుమార్ యాదవ్ తదితర నాయకులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# మున్సిపల్ కమిషనర్‌పై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి

**మున్సిపల్ పరిధిలోని ఆయా గ్రామాల్లో జండా ఎగరవేయకపోవడం సిగ్గుచేటు**

**బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కొంపల్లి అనంతరెడ్డి**

## రాఘవేంద్ర నగర్ కాలనీలో ఇండోర్ ఓపెన్ జిమ్‌ను ప్రారంభించిన

• ఎమ్మెల్యే దేవీ రెడ్డి సుధీర్ రెడ్డి



**హయత్ నగర్, ఆగష్టు 16 (జనంసాక్షి):** హయత్ నగర్ డివిజన్ పరిధి లోని రాఘవేంద్ర నగర్ కాలనీలో రాఘవేంద్ర నగర్ వెల్ఫేర్ అసోసియేషన్, జీ.హెచ్.ఎం.సీ. నిధులచే నిర్మించిన ఇండోర్ ఓపెన్ జిమ్ ను ఎల్.బి.నగర్ శాసన సభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి, స్థానిక కార్పొరేటర్ నవ జీవన్ రెడ్డి లు పాల్గొని, ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇండోర్ ఓపెన్ జిమ్ ఎక్కడ లేదని మొదటి సారిగా ఇక్కడ చూస్తున్నామని వారు అన్నారు. స్థలం ఎక్కడ వృధా చేయకుండా ఓపెన్ జిమ్, ఇంకుడు గుంత, వాకింగ్ ట్రాక్ నిర్మించడం చాలా ఆనందంగా ఉందని వారు తెలిపారు. ఈ సందర్భంగా కాలనీ అసోసియేషన్ సభ్యులను వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ సామ తిరుమల రెడ్డి, డివిజన్ భారస అధ్యక్షులు చెన్నగొని శ్రీధర్ గౌడ్, సీనియర్ మహిళా నాయకురాలు సింగి రెడ్డి మల్లీశ్వరి రెడ్డి, గుజ్జ జగన్ మోహన్, గుడాల మల్లేష్, కృష్ణరెడ్డి కాలనీ అధ్యక్షులు కోట రవీందర్ రెడ్డి, కైలాష్ నాథ్, వెంకటేశం గౌడ్, నర్సయ్య, హరినాథ్ బాబు, వెంకట్ రాములు, సూర్యనారాయణ, పాల్గొన్నారు.

## ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

• ఆర్ వి స్కూల్‌లో సందడి చేసిన చిన్నారులు



**కేశంపేట, ఆగష్టు 16 (జనంసాక్షి) :** మండలం కొత్తపేట గ్రామంలోని ఆర్‌వి స్కూల్‌లో పాఠశాల కరస్పాండెంట్ టి. లక్ష్మీ ఆధ్వర్యంలో కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా చిన్నారులు శ్రీకృష్ణుడు, గోపిక వేషధారణతో గ్రామ ప్రధాన వీధులలో ర్యాలీని నిర్వహించారు. చిన్నారుల వేషధారణలు చూపరులను ఆకట్టుకున్నాయి. తెలుగు సంస్కృతి సాంప్రదాయాలు ఉట్టిపడేలా విద్యార్థిని విద్యార్థులు ఉట్టిని కొట్టారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్ రవీందర్ విద్యార్థులకు కృష్ణాష్టమి ప్రాముఖ్యతను, విశిష్టతను వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయనిలు సంతోష, విజయలక్ష్మి, పావని, మానస, లక్ష్మి, చిట్టి పాల్గొన్నారు.

## ఉప్పల్ ఓల్డ్ విలేజ్‌లో 1 కోటి 50 లక్షలతో సీసీ రోడ్,డ్రైనేజీ నిర్మాణ పనులు




**ఉప్పల్ ఆగష్టు 16 (జనంసాక్షి):** ఉప్పల్ లోని ఓల్డ్ విలేజ్(భరత్ నగర్)లో 58 లక్షలతో సీసీ రోడ్డు ,92 లక్షలతో డ్రైనేజీ పనులు శనివారం పరిశీలించారు .ఇటీవలనే కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి కాలనీల్లో పర్యటించిన సందర్భంగా సీసీ రోడ్డు,డ్రైనేజీ పనులను చేయిస్తానని హామీ ఇచ్చిన విష యం తెలిసిందే. కార్పొరేటర్ రజితపరమేశ్వర్ రెడ్డి, ఏఈ రాజ్ కుమార్‌తో కలిసి ఓల్డ్ భరత్ నగర్‌లోని అమృత్ రెడ్డి సంఘము ఏరియాలో జరుగుతున్న పనులను పరిశీలించి సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు. త్వరలోనే ఉప్పల్ డివిజన్‌లోని మిగత ప్రాంతాలలో పెండింగ్‌లో ఉన్న ఒపెన్ డ్రైనేజీ, సీసీ రోడ్డు నిర్మాణ పనులను కూడా చేపట్టాలని అధికారులకు సూచి ంచారు.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు బాకారం లక్ష్మణ్, ఈగా ఆంజనేయులు ముదిరాజ్, భూసం రఘునాథరెడ్డి, సల్ల ప్రభాకర్ రెడ్డి, రామ్ రెడ్డి, బుర్ర ఈశ్వర్ గౌడ్,వేముల పరమేష్, నల్ల రాజిరెడ్డి, స్వర్ణాకర్, అన్నపు రెడ్డి చంద్రారెడ్డి, శివ యాదవ్, బల్ల పరమేష్, ఢిల్లీ చంద్రశేఖర్ రెడ్డి, ప్రశాం త్ రెడ్డి,బజార్ నవీన్ గౌడ్, రంగుల శేఖర్ ముదిరాజ్ పాల్గొన్నారు.

## రాజీవ్ గృహకల్ప బస్తీ దవాఖానలో ఖాళీగా ఉన్న డాక్టర్, స్టాఫ్ నర్స్ పోస్టులను భర్తీ చేయాలి



**నిజాంపేట్ ఆగష్టు 16( జనంసాక్షి):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని రాజీవ్ గృహకల్పలో బస్తీ దవాఖాన కాలంగా కొనసాగుతున్న , బస్తీ దవాఖానలో తగిన స్టాప్ తగిన సిబ్బంది లేకపోవడంతో బస్తి దావఖానకు వచ్చే ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వెంటనే తగిన సిబ్బందిని భర్తీ చేసి పేద మధ్యతరగతి కుటుంబాలకు వైద్యం అందుతుందని సీఐటీయూ నాయకులు తెలిపారు. ఈ మేరకు శనివారం గురు గృహ కల్పలోని బస్తీ దవఖాన ముందు సిఐటియు ఆధ్వర్యంలో స్థానిక ప్రజలతో కలిసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చాలా కాలంగా రాజీవ్ గృహకల్పలో బస్తిలో వేల సంఖ్యలో ఉన్న పేద,మధ్య తరగతి ప్రజలకు అనారోగ్యం బారిన పడితే నాణ్యమైన వైద్యం ఇవ్వడం కోసం బస్తీ దవాఖాన ఏర్పాటుచేసిన, బస్తీ దవాఖానలో ఇప్పటివరకు పేద మధ్య తరగతి ప్రజలకు చికిత్స అందించే తగిన డాక్టర్,స్టాఫ్ నర్స్ లను కూడా కేటగించకపోవడం సిగ్గుచేటు అన్నారు. వర్షాకాలం ప్రారంభం అయినంక తర్వాత సీజన్ వ్యాధులు వస్తున్నా యని అనారోగ్యం బారిన ప్రజలు చికిత్స నిమిత్తం కై వెళ్లిన వారికి దవాఖానలో డాక్టర్, స్టాఫ్ నర్స్ కూడా లేరు, టాబ్లెట్స్ అయినా ఉంటే ఇస్తారేమో అని బస్తీ దవాఖానకు వెళితే కనీసం ఏ రోగానికి కూడా టాబ్లెట్స్ లేకపోవడం వైద్య అధికారికి పనితీరుకు నిదర్శనం అని తెలిపారు . ఇప్పటికైనా పై అధికారులు చర్యలు చేపట్టి ప్రజలకు వైద్యం అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుచున్నారు. అలాగే ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేయాలని లేనిచో సిఐటియు ఆధ్వర్యంలో ప్రజలతో ఐక్య పోరాటం నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాథోడ్ సంతోష్‌ఎన్.బాలపీర్,ఎం.శంకర్, వీరన్న, బాలాజీ, శివ,నరేష్,సత్యనారాయణ, కాలనీ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఐదేళ్ల బాలుడిపై లైంగిక దాడి, హత్య



**ఉప్పల్ ఆగష్టు 16 (జనంసాక్షి):** ఉప్పల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఐదేళ్ల బాలు డిపై లైంగిక దాడి చేసి, హత్య చేసిన ఘటనలో బిహార్కు చెందిన కమర్ అనే వ్యక్తిని పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ నెల 12న రామం తాపూర్‌లో బాలుడు కనిపించకుండా పోయాడని తల్లిదండ్రులు ఫిర్యాదు చేయగా, సీసీ ఫుటేజీ ఆధారంగా అనుమానితుడిని అదుపులోకి తీసుకున్నారు. విచారణలో కమర్ నేరం అంగీకరించాడు.శుక్రవారం అర్ధరాత్రి అతన్ని అరెస్ట్ చేసిన ట్లు పోలీసులు తెలిపారు. బాలుడి మృతదేహాన్ని గాంధీ ఆసుపత్రికి తరలించారు.

## మిషన్ భగీరథ నీళ్లు రాక అవస్థలు పడుతున్న స్థానికులు

• పది రోజులైనా చుక్క నీళ్ళు రాలే చెగ్గిరెడ్డి ఘనపూర్ గ్రామంలో చోటు చేసుకున్న దుస్థితి: కార్మిక విభాగం మండల అధ్యక్షుడు నర్సింలు



**జిల్లేడ్ చౌదరిగుడా ఆగష్టు 17 (జనంసాక్షి):** జిల్లేడ్ చౌదరిగుడా మండల ంలోని చెంగిరెడ్డి ఘనపూర్ గ్రామంలో పది రోజుల నుంచి మిషన్ భగీరథ నీళ్లు రాకపోవడం పట్ల కార్మిక విభాగం మండల అధ్యక్షుడు నర్సింహులు ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్సీ వాడలో నీళ్లు రాక కాలనీవాసులంతా ఆందో ళన చెందుతున్నారని మిషన్ భగీరథ అధికారులపై మండిపడ్డారు. మిషన్ భగీరథ సూపర్వైజర్ ఏంచేస్తున్నారని మండి పడ్డారు. ఆవాడాలో బోరు మోటర్ పనిచేయక నెలలు గడుస్తున్నాయి గ్రామ కార్యదర్శి గ్రామ పంచయతీలో నిధులు లేవని చెప్పుకొచ్చారు తన సొంత డబ్బులతో బోర్లు రిపేర్ చేయి స్తున్నారు అయినా కూడా నీటికొరత ఏర్పడుతుంది అని పేర్కొన్నారు. అదేవి ధంగా వృద్ధాప్య పింఛన్లు కార్మికుల జీతాలు సకాలంలో చెల్లించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.

## భక్తిశ్రద్ధలతో పోచమ్మ పండగ జరుపుకోవాలి

• ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి



**యాచారం, ఆగష్టు 16 (జనంసాక్షి):** యాచారం మండల పరిధిలోని గడ్డ మల్లయ్య గూడ గ్రామంలో పోచమ్మ దేవి ఆలయ పునర్నిర్మాణం విగ్రహ ప్రతిష్టలో భాగంగా శనివారం ఉదయంనుంచి వేదస్వస్తి గవ్యాంతపూజలు, మూల మంత్ర జవములు, స్థావన దేవతా పూజలు, హెూమములు, హరతి తీర్ధ ప్రసాద వితరణతో పాటు శివ పార్వతుల అంగరంగ వైభవంగా నిర్వ హించారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. తల్లి దీవెనలతో గ్రామస్తులు ఆయురారోగ్యాలతో చల్లగా ఉండాలని కోరారు.ఆదివారం అమ్మవారి విగ్రహ ప్రతిష్ట, సాయంత్రం బోనాలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ యార వెంకటేష్ తెలిపారు.

## వీధి కుక్కలు దాడి తీవ్ర గాయాలు



**బషీరాబాద్,ఆగష్టు 16 (జనంసాక్షి):** బషీరాబాద్ మండల కేంద్రంలో ఇంద్ర నగర్ (కోళ్ల ఫారం) లో శనివారం వీధి కుక్కలు గుంపుగా ఒకే రోజు నలు గురు పై దాడి,స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం వీధి కుక్కలు గుంపులు గుంపులుగా నరేష్ తండ్రి శరణప్ప (8),విక్రాంత్ తండ్రి లింగేష్,(4), ఆసియా బేగం భర్త అహ్మద్ ఫ్రూట్స్ (22) వీధి కుక్కల దాడికి తీవ్ర గాయాలతో ఆసుపత్రి పాలయ్యారు.ఆసియా బేగం మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ ఆసుపత్రికి తరలించినట్టు తెలిపారు. కుక్కల బెడద విపరీతంగా ఉంది. గుంపులు గుంపులుగా స్వైర విహారం చేస్తున్నాయి. చిన్నా పెద్ద అని తేడా లేకుండా దాడి చేస్తున్నా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదు. దీంతో రోడ్లపైకి వెళ్లాలంటే ప్రజలు భయబ్రాంతులకు గురవుతున్నారు. ఉన్నత అధికారులు స్పందించి వీధి కుక్కల బెడద నుండి చిన్నారులను, కాలనీ వాసు లను కాపాడాలని అధికారులను కోరారు.

## భక్తి శ్రద్ధలతో భగవంతుని ప్రార్థించాలి

• మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వర్త్య విఠల్ నాయక్



**తాండూరు అగష్టు 16(జనంసాక్షి):** భక్తిశ్రద్ధలతో భగవంతుని ప్రార్థించాలని మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వర్త్యవిఠల్ నాయక్ అన్నారు. శ్రావణ మాసం 23వ రోజు సందర్భంగా సేవాలాల్ మహారాజ్,మరియమ్మ భోగ్ పూజ ఉపాద్యాయులు రమేష్ జాదవ్ నివాసంలో నిర్వహించారు. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమానికి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వర్త్య విఠల్ నాయక్ హాజరై సేవాలాల్ మహారాజ్ నూ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంత త లభిస్తుంది అని తెలిపారు భక్తిశ్రద్ధలతో భగవంతుని కొలవాలి అన్నారు.ఈ కార్యక్రమంలో, గోర్ సేన ఉమ్మడి జిల్లా అధ్యక్షులు రాందాస్ నాయక్, గోర్ సిక్వాడి వికారాబాద్ జిల్లా అధ్యక్షులు రాథోడ్ దీపక్,ఏ ఎంసి వైస్ చైర్మన్ చందర్ నాయక్, వెంకట్రామ్ నాయక్,రామ్ నాయక్ , నర్స్య నాయక్ , హీరసింగ్,గోపాల్ , అనిల్, సంతోష్ ,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు



**ఇబ్రహీంపట్నం, ఆగష్టు 16 (జనంసాక్షి) :** ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని ఎలిమినేడు గ్రామంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి . గోపికమ్మ, శ్రీకృష్ణుని వేషాధారణలో చిన్నారులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు

# అటల్ బిహారీ వాజపేయికి ఘన నివాళులు అర్పించిన

- కళ్లెం నవజీవన్ రెడ్డి



**హయత్ నగర్, ఆగష్టు 16 (జనంసాక్షి):** హయత్ నగర్ డివిజన్ భారతీయ జనత పార్టీ అధ్యక్షులు గంగాని శ్రీనివాస్ ఆధ్వర్యంలో మాజీ ప్రధాన మంత్రి అటల్ బిహారీ వాజపేయి 7వ వర్ధంతి సందర్భంగా హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి ముఖ్య అతిధులుగా పాల్గొని, వాజపేయి చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్ఎస్ఎస్ ప్రచారక్ గా ఆయన జీవితం ప్రారంభించి, రాజకీయాలలో అత్యున్నత పదవి చేపట్టి, పాకిస్తాన్ లాంటి శత్రు దేశాలనూ గడగడాలాడించి, ఒక ఓటు ను అక్రమంగా కొనలేక తన ప్రభుత్వాన్ని తృణ ప్రాయంగా వదులుకున్న మహా నేత వాజపేయి అని అన్నారు. మూడు సార్లు ప్రదాని పదవి చేపట్టి సొంతంగా ఇల్లు కూడా నిర్మించుకోని నిస్వార్ధ నాయకుడు, వారు చూపిన బాటలో నడుస్తూ రానున్న రోజుల్లో భారతీయ జనతా పార్టీ మరింత బలోపితం చేసే విధంగా ప్రతి ఒక్క కార్యకర్త ముందుకు రావాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు జాంజా నాయక్, పొరంద మహేష్, డివిజన్ కార్యవర్గ సభ్యులు గోవింద చారి, జనార్దన్, నర్సింహా, సురేష్ రెడ్డి, సూర్య నాయక్, బాలు, అరుణ్, బీజేవైఎం నాయకులు ఎర్ర ప్రేమ్, ప్రణవ్ రెడ్డి, పాల్గొన్నారు.

# మున్సిపల్ కమిషనర్ పై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి

- బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కొంపల్లి అనంతరెడ్డి.
- మున్సిపల్ పరిధిలోని ఆయా గ్రామాల్లో జండా ఎగరవేయకపోవడం సిగ్గుచేటు



**మొయినాబాద్ ఆగష్టు 16 (జనంసాక్షి) :** మున్సిపల్ కమిషనర్ ఖజా మొయిజుద్దీన్ మున్సిపల్ పరిధిలోని ఆయా గ్రామాలలో గల పాత గ్రామపంచాయతీలపై త్రివర్ణ జండాను ఎగరవేయకపోవడం విడ్డూరంగా ఉందని రాష్ట్ర బీఆర్ఎస్ నాయకులు కొంపల్లి అనంతరెడ్డి మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దారెడ్డి వెంకటరెడ్డి నాయకులు నరోత్తం రెడ్డిలు పేర్కొన్నారు. శనివారం మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..దేశద్రోహం కంటే ఎక్కువ మున్సిపల్ కమిషనర్ జెండా ఎగర వేయకపోవడం, మున్సిపల్ చైర్మన్ ను వెంటనే బర్తరఫ్ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. భారతదేశంలో కులమతాల కచ్చితంగా అందరూ కలిసి ఉంటున్న తరుణంలో ఇలాంటి వివక్ష చూపడం ఎంతవరకు సమంజసమని పేర్కొన్నారు. మున్సిపల్ ఏర్పడి ఆరు నెలలవుతున్న ఆ గ్రామాలలో ఉన్న గ్రామపంచాయతీ కార్యాలయాలు ప్రస్తుతం పురపాలక సంఘాలుగా కొనసాగుతున్నప్పటికీ పురపాలక ముందు 15ఆగస్టు రోజు జెండా ఎగరవేకపోవడం ఎంతవరకు సమంజసం అని అర్థమవుతుందని అన్నారు. ఈ విషయంపై ప్రభుత్వం స్పందించి అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరారు. సమావేశంలో మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు దారెడ్డి వెంకటరెడ్డి, బీఆర్ఎస్ నాయకులు నరోత్తం రెడ్డి, ముదిగొండ శ్రీహరి యాదవ్, కొత్త నరసింహారెడ్డి, ముదిగొండ రవి యాదవ్, మోర శ్రీనివాస్, రాహుపు, సురేందర్ గౌడ్, జగన్మోహన్ రెడ్డి, సత్తిరెడ్డి, పెద్ద మంగళారం నరసింహారెడ్డి సురంగల్ మాజీ సర్పంచ్ లావణ్య అంజిరెడ్డి, సంగం రాజు గౌడ్, పరమేష్, వీరయ్య వెంకటేష్ మోజు విభాగం అధ్యక్షులు అరవింద్ రజక, ప్రవీణ్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యతోపాటు సంస్కృతి సాంప్రదాయాలు

## అలవర్చుకోవాలి

- వైభవంగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలు
- ఆకట్టుకున్న చిన్నారుల వేషాధన
- కృష్ణవేణి కాన్సెప్ట్ స్కూల్ ప్రధానోపాధ్యాయులు ప్రశాంత్ కుమార్




**తాండూరు అగస్టు 16(జనంసాక్షి):** విద్యార్థిని విద్యార్థులు విద్యతో పాటు సంస్కృతి సప్రదాయాలను అలవర్చుకోవాలని కృష్ణవేణి కాన్సెప్ట్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు మేనేజింగ్ డైరెక్టర్ ప్రశాంత్ కుమార్ అన్నారు.శనివారం పట్టణంలోని కృష్ణవేణి కాన్సెప్ట్ స్కూల్లో శ్రీకృష్ణాష్టమి వేడుకలను సాంస్కృతిక సోయగాలతో, ఆధ్యాత్మిక వాతావరణంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. కృష్ణాష్టమి సందర్భంగా పాఠశాలలోని విద్యార్థులు చిన్ని కృష్ణుని వేషధారణలో అలరించారు. అనంతరం కనుల పండుగ ఉట్టి కొట్టే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణవేణి కాన్సెప్ట్ స్కూల్ ప్రధానోపాధ్యా యులు ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ మన సంస్కృతి సాంప్రదాయాలను విద్యార్థులు తమ ప్రతిభను కనబరిచారని తెలిపారు. కలియుగ ప్రత్యక్ష దైవంగా పిలవబడే శ్రీ కృష్ణుడు అందరి ఆదర్శ ఇష్ట దైవంగా నిలిచారని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు మల్లేశం, సతీష్, వెంకటేశం, టీచర్లు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# బొంరాస్ పేట పెద్ద చెరువుకు

## పెరిగిన పర్యాటకుల తాకిడి

- చేపల వేటలో నిమగ్నమైన జాలరులు



**బొంరాస్ పేట,ఆగస్టు 16(జనంసాక్షి):** ఇటీవల కురిసిన భారీ వర్షాలకు బొంరాస్ పేట పెద్ద చెరువు అలుగు పారి మత్తడి దూకుతుంది. హైదరాబాద్ బీజాపూర్ 163వ జాతీయ రహదారి సమీపంలో చెరువు ఉండడంతో పర్యాటకుల తాకిడి రోజు రోజుకు ఎక్కువవుతుంది. హైదరాబాదు తదితర ప్రాంతాలకు చెందిన పర్యటకులు కుటుంబ సమేతంగా వచ్చి ప్రాజెక్టు అందాలను తిలకించి సెల్ఫీలు దిగుతున్నారు. అక్కడే కుటుంబ సభ్యులందరూ కలిసి సహకరికి భోజనం చేస్తున్నారు.పర్యాటకుల తాకిడి ఎక్కువ కావడంతో చెరువు సమీపంలో వాహనాలు రాకపోకలతో రద్దీగా మారింది.మరోవైపు బొంరాస్ పేట మండల కేంద్రానికి వెళ్లేందుకు వరద ఉధృతి తగ్గకపోవడంతో గత 4 రోజులుగా రాకపోకలు నిలిచిపోయాయి.మండల కేంద్రానికి వెళ్లే ప్రయాణికులు బుర్రితండ మీదుగా మెట్లకుంట నుండి రాకపోకలు కొనసాగిస్తున్నారు.మండల వ్యాప్తంగా జరుగుతున్న అభివృద్ధి పనులు వందల కారణంగా నిలిచిపోయాయి.ఏటి కాలువ,మెట్లకుంట ఎల్లమ్మ కాలువ దగ్గర జాలరులు చేపల వేటలో నిమగ్నమయ్యారు.

## భారీ వర్షంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న వరదనీరు సమస్యను పరిష్కరించిన ఎన్ఎంసి అధ్యక్షులు



**నిజాంపేట్ ఆగస్టు 16 (జనంసాక్షి):** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని శుక్రవారం రాత్రి కురిసిన భారీ వర్షం కారణంగా ప్రగతి నగర్ లో పలు అపార్ట్మెంట్లలో వరద నీరు చేరుకున్న సందర్భంగా అపార్ట్మెంట్ వాసులు నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి దృష్టికి తీసుకురాగా వెంటనే వరద సమస్యలు ఎదుర్కొంటున్న ప్రదేశాలను సమీక్షించి వెంటనే రాజశేఖర్ రెడ్డి అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరించారు. అనంతరం అపార్ట్మెంట్ వాసులు ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో షేక్ రఫీయా బేగమ్, సురేందర్ యాదవ్, నారాయణ రెడ్డి, వీరబాబు , షేక్ బిక్కన్ షా, ప్రశాంత్, ఆది రెడ్డి, విజయ్, సందీప్ పాల్గొన్నారు.

# సృష్టి ఫెర్టిలిటీ సెంటర్ దోషులను

## కఠినంగా శిక్షించాలి

- పిఓ డబ్ల్యు రాష్ట్ర అధ్యక్షురాలు జి అనసూయ



**హయత్ నగర్, ఆగష్టు 16 (జనంసాక్షి):** జంట నగరాలలో పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న ఫెర్టిలిటీ సెంటర్లు విచ్చలవిడిగా ఐవిఎఫ్, ఐయుఐ తదితర కృత్రిమ గర్భధారణ సాంకేతిక, వైద్య పరిజ్ఞానాన్ని దుర్వినియోగం చేస్తూ సరొగసి(అద్దెగర్భాల) పేరుతో పెద్ద ఎత్తున వ్యాపారం చేస్తుండటం ఆనందో ళనకర విషయం అని ప్రగతిశీల మహిళా సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు జి అనసూర్య అన్నారు. 2015, 2021 సరొగసి నియంత్రణ చట్టాలను అతిక్రమించి విచ్చలవిడిగా సంతానం కావాలనే దంపతుల సెంటిమెంట్ ను ఉపయోగించుకొని చట్ట విరుద్ధమైన పద్ధతులలో ఏమాత్రం సంబంధంలేని వ్యక్తులను పురుషులను, స్త్రీలను అనేక ప్రలోభాలకు గురి చేసి, డబ్బు ఆశ చూపి శుక్రకణాలను, అండాలను సేకరించి వ్యాపార సరోగసికి పాల్పడు తున్న డాక్టర్లపై, పెర్టిలిటీ సెంటర్లపై ప్రభుత్వం తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇటువంటి చర్యల వల్ల ఏర్పడే నైతిక, చట్టపరమైన, కుటుంబ, భావోద్వేగాల సమస్యలను నివారిం చాలని ప్రగతిశీల మహిళా సంఘం రాష్ట్ర కార్యవర్గం తరపున రాష్ట్ర ప్రభు త్వానికి, సంబంధిత అధికారులకు వారు విజ్ఞప్తి చేశారు. ఇటీవల వెలుగు లోకి వచ్చిన సృష్టి ఫెర్టిలిటీ సెంటర్, మాదాపూర్ సంఘటనల్లో దోషులను కఠినంగా శిక్షించాలని, ఆయా కేంద్రాలను ప్రభుత్వం స్వాధీనపరచుకొని, బాధితులకు రక్షణ కల్పించాలని వారు కోరారు.

# దోమలో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు



**దోమ ఆగస్ట్ 16(జనంసాక్షి):** దోమ మండల కేంద్రంలోని శివాలయంలో కృష్ణాష్టమి వేడుకలు శనివారం మహిళామణులు ఘనంగా నిర్వహించారు. శ్రీకృష్ణుని లీలలు చిలిపితనం అయన సన్నివేశాలను మహిళలు గుర్తు చేసుకొని పండగ ప్రత్యేకతను చాటుకున్నారు. ఈ పర్వదినం మన అందరి జీవితాల్లో సుఖ సంతోషాలు తీసుకురావాలని కోరుకుంటూ కృష్ణాష్టమి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మహిళా మణులు పాల్గొన్నారు.

## ఘనంగా కొరివి క్రిష్ణా స్వామి ముదిరాజ్ జయంతి వేడుకలు



**పరిగి ఆగస్టు 16 (జనంసాక్షి):** పరిగి మునిసిపాలిటీలో శనివారం తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ మహాసభ పరిగి మున్సిపల్ కమిటీ ఆధ్వర్యంలో రచయిత జర్నలిస్టు హైదరాబాద్ మాజీ మేయర్ కొరివి కృష్ణ స్వామి ముదిరాజ్ గారి 132వ జయంతి కార్యక్రమాన్ని పరిగి మున్సిపాలిటీ సంఘం అధ్యక్షులు దోమ శ్రీశైలం ముదిరాజ్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. కృష్ణ స్వామి ముదిరాజ్ బహుముఖ ప్రజ్ఞాశాలి, రచయిత, జర్నలిస్ట్, విద్యావేత్త హైదరాబాద్ పై ఒక కళాఖండంగా నిలిచిన 'పిక్టోరియల్ ఆఫ్ హైదరాబాద్' రచయిత కొంతకాలం పాటు ఆయన అప్పటి ప్రధానమంత్రి మహారాజ్ కృష్ణ ప్రసాద్ కు ప్రైవేట్ కార్యదర్శిగా పనిచేశారు. కొర్వి కృష్ణ స్వామి 'డెక్కన్ స్టార్' అనే ఇంగ్లీష్ వారపత్రిక 'మసావత్' అనే ఉర్దూ వారపత్రికకు సంపాదకుడిగా పనిచేశారు. ఆయన "న్యూ ఎరా" కు కూడా సంపాదకుడి గా పనిచేశారు సియాసత్, రాయత్, రహ్నుమా-ఎ-డెక్కన్, ఎమ్రోజ్ వంటి అనేక ఉర్దూ దినపత్రికలలో కాలమ్స్ రాశారు. క్రిష్ణ స్వామి ముదిరాజ్ 25 సంవత్సరాలు కౌన్సిలర్‌గా, మేయర్‌గా ఉన్న సమయంలోనే హైదరాబాద్ కో సం ఒక మాస్టర్ ప్లాన్‌ను ఖరారు చేశారు. హైదరాబాద్ మేయర్‌గా ఆయన అప్పటి ప్రధాన మంత్రి పండిట్ జవహర్‌లాల్ నెహ్రూను కలిశారు యుగో స్లేవియా అధ్యక్షుడు మార్షల్ టిటోకు పౌర స్వాగతం పలికారు. శ్రీ కొర్వి కృష్ణ స్వామి ముదిరాజ్ హైదరాబాద్‌లో మాన్యువల్ రిక్షా లాగడం వ్యవస్థను తొల గించడానికి సైకిల్ రిక్షాలను ప్రోత్సహించడానికి బాధ్యత వహిం చారు. శ్రీ కొర్వి కృష్ణ ముదిరాజ్ డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్‌తో సామా జిక సంక్షేమం గురించి క్రమం తప్పకుండా అభిప్రాయాలను పంచుకు న్నారు. శ్రీ కొర్వి కృష్ణ స్వామి ముదిరాజ్ 1922లో నిజాం రాజ్య ముదిరాజ్ మహాసభను స్థాపించారు మరియు తరువాతి 40 సంవత్సరాలు మహాసభకు అధ్యక్షుడిగా ఉన్నారు మరియు ముదిరాజ్ సమాజానికి , నగరంలోని ఇతర బలహీన వర్గాలకు విద్యారంగంలో ఎంతో సేవ చేశారు. కొర్వి కృష్ణ స్వామి ముదిరాజ్ ముదిరాజ్ సంఘం ఏర్పాటు మాత్రమే కాకుండా ఇతర కుల సంఘాల ఏర్పాటు కూడా కృషి చేయడం జరిగింది మహిళా అక్షరాస్యతను ప్రోత్సహించడానికి ఆయన అనేక గ్రంథాలయాలను ఏర్పాటు చేశారు. హిం దీ కన్యా పాఠశాలను స్థాపించారు. కొర్వి కృష్ణ స్వామి ముదిరాజ్ విగ్రహాన్ని ట్యాంక్ బండ్ పై ఏర్పాటు చేయాలని, హైదరాబాదులో ఒక యూనివర్సిటీకి కొర్వి కృష్ణస్వామి ముదిరాజ్ గారి పేరు పెట్టాలనికి ప్రస్తుత ప్రభుత్వం ఎన్నికల సమయంలో హామీ ఇచ్చిన విధంగా జీవో నంబర్ 15ను అమలు చేసి ముదిరాజులను బిసి-డి నుంచి బీసీ-ఏలో చేర్చాలని ప్రభుత్వాన్ని డిమా ండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పరిగి మున్సిపల్ మాజీ చైర్మన్ ముకుంద అశోక్ కుమార్, సంఘం నియోజకవర్గ గౌరవ అధ్యక్షులు దోమ రామచంద్రయ్య ముదిరాజ్, నియోజకవర్గ కార్యదర్శి డి.కృష్ణయ్య ముదిరాజ్, జిల్లా ప్రధాన కార్యదర్శి డి. మాణిక్యం ముదిరాజ్, రాష్ట్ర కార్యదర్శి ముకుంద నాగేశ్వర్ ముదిరాజ్, పరిగి నియోజకవర్గం యువత అధ్యక్షులు పర్షమోని బాబు ముదిరాజ్, సంఘం నాయకులు జనార్ధన్ ముదిరాజ్, మహిపాల్ ముదిరాజ్, కృష్ణా ముదిరాజ్, బందయ్యా ముదిరాజ్, డి. ప్రవీణ్ ముదిరాజ్, ఆనంద్ ముదిరాజ్, శ్రీనివాస్ ముదిరాజ్ పాల్గొన్నారు.



**కాప్రా (జనంసాక్షి): నాగారం మున్సిపల్ పరిధిలోని సత్యనారాయణ కాలనీ అసోసియేషన్ ఉపాధ్యక్షులు కందడి శ్రీనివాసరెడ్డి (బోర్‌వెల్) జన్మదిన వేడు కలు శనివారం ఘనంగా నిర్వహించారు .ఈ కార్యక్రమంలో నాగారం ముని సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముప్పు శ్రీనివాస్ రెడ్డి, చిట్యాల శ్రీనివాస్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి నరేందర్ రెడ్డి, హాజరై కందాడి శ్రీనివాస్ రెడ్డిని చాలు వతో ఘనంగా సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్ర మంలో ఎం.కర్ణాకర్ రెడ్డి, సత్యనారాయణ కాలనీ అసోసియేషన్ సభ్యులు కాలనీ వాసులు పాల్గొన్నారు.**

## శ్రీ గోపికృష్ణ యాదవ్ సంఘం ఆధ్వర్యంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

**కాప్రా ఆగస్టు 16 (జనంసాక్షి) :** మన సంప్రదాయ పండుగలు సమాజానికి ఐకమత్యాన్ని తెస్తాయని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. కాప్రా సర్కిల్ డాక్టర్ ఏఎస్ రావు నగర్ డివిజన్ పరిధిలోని జమ్మిగడ్డ లో శనివారం శ్రీ కృష్ణాష్టమి సందర్భంగా గోపికృష్ణ యాదవ్ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కృష్ణాష్టమి వేడుకలకు భక్తులు తరలివచ్చారు. ఆలయం నలుమూలలా పూలదండలతో, విద్యుత్ దీపాలతో అందంగా అలంకరించారు. భక్తులు ఘనంగా పూజలు, భజనల్లో పాల్గొని స్వామి కీర్తనలతో ఆ ప్రాంతమంతా మారు మ్రోగిపోయింది. శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకల్లో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, స్థానిక కార్పొరేటర్ శిరీష సోమ శేఖర్ రెడ్డితో ముఖ్య అతిథిగా పాల్గొని శ్రీ కృష్ణ పరమాత్ముడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. మన సంప్రదాయ పండుగలు సమాజానికి ఐకమత్యాన్ని తెస్తాయని, ఉత్సవాలు భక్తి భావనను పెంచడమే కాకుండా, సామాజిక సౌభ్రాతృత్వానికి వేదికలు అవుతాయన్నారు. యువత ఈ విలువలను కాపాడి ముందుకు తీసుకెళ్లాలని అన్నారు. ఆలయ నిర్వాహకులు ఎమ్మెల్యేను, ముఖ్య అతిథులను శాలువాతో ఘనంగా సన్మానించారు. భక్తులు ఘనంగా పూజలు, భజనల్లో పాల్గొని స్వామి కీర్తనలతో ఆ ప్రాంతాన్ని మారుమ్రోగించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భక్తులకు అన్నప్రసాదం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సోమ శేఖర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ పావని రెడ్డి, మాజీ కౌన్సిలర్ రాముల యాదవ్, ఎం.బి.కృష్ణ యాదవ్, జెమ్మిగడ్డ గోపి కృష్ణ యాదవ్ సంఘం వ్యవస్థాపక



సభ్యులు రమేష్ యాదవ్, తిరుమలయ్యయాదవ్, సలహాదారులు కనుక ప్రసాద్ యాదవ్, పరమేష్ యాదవ్, రాములు యాదవ్, కనకయ్య యాదవ్, అధ్యక్షుడు గోపాల్ యాదవ్, ఉపాధ్యక్షులు విజయ్ కుమార్ యాదవ్, నర్సింహులు యాదవ్, ప్రధాన కార్యదర్శి వెంకటేష్ యాదవ్, కార్యనిర్వక కార్యదర్శి వెంకటయ్య యాదవ్, సంయుక్త కార్యదర్శిలు కనకయ్య యాదవ్, శివ శంకర్ కుమార్ యాదవ్ భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

## ఎమ్మెల్యే సహకారంతో గ్రామాల్లో వేగంగా అభివృద్ధి పనులు

- కాంగ్రెస్ పార్టీ రాష్ట్రనాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి
- ఆరుట్లలో మహారాజ్ యువజన సంఘం భవనానికి స్లాబ్ నిర్మాణం

**ఇబ్రహీంపట్నం, ఆగస్టు 16 (జనంసాక్షి):** ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి సహకా రంతో గ్రామాలలో అభివృద్ధి పనులు శరవేగంగా ముందుకు సాగుతున్నాయని కాంగ్రెస్ పార్టీ రాష్ట్రనాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. శనివారం రోజున ఆరుట్ల గ్రామంలో ఎమ్మెల్యే సహకారంతో మంజురైన రూ.5 లక్షల రూపాయల నిధులతో నిర్మిస్తున్న మహారాజ్ యూత్ యువ జన సంఘం భవనానికి స్లాబ్ వేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం గ్రామాలలో మౌలిక సదుపాయాల కల్పన కోసం అధిక ప్రాధాన్యత ఇస్తుందని ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి నియోజకవర్గ అభివృద్దే లక్ష్యంగా అధిక నిధులు తెచ్చి అభివృద్ధిలో ముందంజలో ఉంచుతున్నారని అన్నారు .ఎమ్మెల్యే సహకారంతో మరిన్ని నిధులు తెచ్చి గ్రామాన్ని అభివృద్ధి పరుస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం



మార్కెట్ కమిటీ డైరెక్టర్ సాతిరి ఎల్లేష్, కాంగ్రెస్ పార్టీనాయకులు మార సురేష్ ,బుట్టి కృష్ణ, కంబాలపల్లి బుగ్గరాములు, పంబాల శివకుమార్, నూకం మల్లేష్, బైకని ఐలయ్య ,నూకం జంగయ్య, నూకం రాయుడు , పాల్గొన్నారు.

## బిజెపి నాయకుల ముందస్తు అరెస్ట్ చేసిన పోలీసులు

- ప్రజా సమస్యలు మంత్రులను అడగడం తప్పాలి
- బీజేపీ పార్టీ ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు బి గాలయ్య



**మోమిన్ పేట ఆగస్టు 16 (జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క), సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి లక్ష్మణ్, ప్రభు త్వ విప్ పట్నం మహేందర్ రెడ్డిల వికారాబాద్ జిల్లా నవాబ్ పేట్ మండల పరిధిలోని చించల్పేట్ గ్రామంలో శనివారం పర్యటన సందర్భంగా వికారాబాద్ జిల్లాలోని రోడ్ల పరిస్థితి అద్వానంగా మారిందని మంత్రులకు వినతి పత్రం ఇచ్చే సందర్భంలో మమ్ములను అరెస్టు చేయడం దారుణమని బిజెపి పార్టీ ఎస్సీ మోర్చా వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు గాలయ్య ఆవేదనను వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్య బద్దంగా మంత్రు లకు వినతి పత్రం ఇవ్వడం తప్పా అని ఆయన ప్రశ్నించారు. వికారాబాద్ జిల్లా స్థితి గతులను వివరించడం కోసమే మంత్రులను కలిసి వివరించాలని అనుకున్నామని అన్నారు. వికారాబాద్ జిల్లాలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, శాసనస భాప తి గడ్డం ప్రసాద్ కుమార్ ఉన్న రోడ్ల పరిస్థితి అధ్వానంగా మారిందని అన్నారు. రోడ్ల పరిస్థితి బాగుపడాలని ఉద్దేశంతో మంత్రులను కలవాలని అనుకున్నామని అ న్నారు. పోలీసులను అడ్డం పెట్టుకొని అరెస్టు చేయడం కాదని ఆయన ఆవేద నను వ్యక్తం చేశారు. అరెస్ట్ వారిలోలో బిజెపి పార్టీ నాయకులు కార్యకర్తలు ఉన్నారు.



## భాజపాతోనే రాష్ట్ర సమగ్రత నిజమైన అభివృద్ధి

- జిల్లా అర్బన్ ఉపాధ్యక్షులు అనిల్ గౌడ్



**శేరిలింగంపల్లి, ఆగస్టు 16 (జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్రంలో జవాబు దా రీతనంతోకూడిన పాలన, సమగ్రత లభించాలంటే భారతీయ జనతా పార్టీని ప్రతి ఒక్కరు ఆదరించాల్సిన అవసరం ఉందని రంగారెడ్డి జిల్లా అర్బన్ బిజెపి ఉపాధ్యక్షులు మూల అనిల్ గౌడ్ ప్రధాన పేర్కొన్నారు. రంగారెడ్డి జిల్లా అర్బన్ బిజెపి అధ్యక్షులు వనంపల్లి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ప్రత్యేక కార్యక్రమానికి శనివారం అనిల్ గౌడ్ హాజరై జిల్లా అర్బన్ ఉపాధ్యక్షులుగా ఆయన చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకున్నారు. అనంత రం శేరిలింగంపల్లిలో బిజెపి నాయకులు ఏర్పాటు చేసిన కార్యక్ర ఆయన ముఖ్యఅ తిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ శేరిలింగంపల్లి పరిధిలో అవకాశవాద రాజకీయాలను తరిమికొట్టి భారతీయ జనతా పార్టీని ఆశీర్వదించడం ద్వారా నియోజకవర్గం నిర్మాణాత్మకతతో ముందుకు సాగడానికి తోడ్పాటును అందించాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్రం రాజకీయ చైతన్యం, సామాజిక భద్రత, ఆర్థిక అభివృద్ధిని సాధించాలంటే తప్పకుండా భారతీయ జనతా పార్టీని ఆదరించి శేరిలింగం పల్లిని కాషాయమయంగా తీర్చిదిద్దాలని మూల అనిల్ గౌడ్ పిలుపునిచ్చారు.

తనకు రంగారెడ్డి జిల్లా అర్బన్ ఉపా ధ్యక్షుడు పదవిని కట్టబెట్టిన అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డికి, తెలంగాణ రాష్ట్ర బిజెపి అధ్యక్షులు రాంచందర్ రావుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ అధిష్టానం తనపైన ఉంచిన నమ్మకాన్ని వమ్ము కానీయనని, పార్టీ నిర్మాణం కోసం, శేరిలింగంపల్లి పరిధిలో బలోపేతం కోసం సామాన్య కార్యకర్తలా పని చేస్తూ ముందుకు సాగుతానన్నారు.

# లయన్స్ క్లబ్ హెూప్ ఫౌండేషన్ సేవలు భేష్

- ఎస్బిఐ మేనేజర్ భాస్కర్



**శేరిలింగంపల్లి, ఆగస్టు 16 (జనంసాక్షి) :** సమాజ ఎదుగుదల విద్యా ప్రాప్తితోనే ముడిపడి ఉందని, శేరిలింగంపల్లి ప్రాంతంలో విద్యాభివృద్ధి కోసం, ఇతర సామాజిక అంశాలకోసం లయన్స్ క్లబ్ హెూప్ ఫౌండేషన్ అధ్యక్షులు కొండా విజయ్ కుమార్ అందిస్తున్న సేవలు బేష్ అని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చందానగర్ శాఖ బ్రాంచ్ మేనేజర్ భాస్కర్ కొనియాడారు. ఈ మేరకు శేరిలింగంపల్లి నియోజకవర్గం చందానగర్‌లో శనివారం ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా చదువులో మంచి ప్రతిభను కనబరుస్తున్న ఏడవ తరగతి విద్యార్థి కార్తిక్ క్రీడల్లో సైతం రాణిస్తున్న విషయాన్ని తెలుసుకున్న లయన్స్ క్లబ్ ఆఫ్ హెూప్ ఫౌండేషన్ చైర్మన్ కె. విజయ్ కుమార్ ఆర్థిక కారణాలు అడ్డంకిగా మారడంతో చదువులో ఇబ్బందిని ఎదుర్కొంటున్న విషయాన్ని తెలుసుకుని సదరు విద్యార్థికి ఆర్థికచేయుటను అందించడానికి ముందుకు రావడం, ఇందులో భాగంగా 20 వేల రూపాయల ఆర్థిక ప్రోత్సాహాన్ని బ్యాంకు మేనేజర్ భాస్కర్ చేతుల మీదుగా విద్యార్థి కార్తీక్ అందజేయడం జరిగింది. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో హెూప్ ఫౌండేషన్ చైర్మన్ కొండా విజయ్ కుమార్ తో కలిసి బ్యాంకు మేనేజర్ మాట్లాడుతూ ప్రతిభ కలిగిన ఓ నిరుపేద విద్యార్థికి చేయూతనందించడానికి అందజేసే ఆర్థిక ప్రోత్సాహ కార్యక్రమానికి తనను అతిథిగా పిలవడం చాలా సంతోషంగా ఉందన్నారు. చదువుకు పేద, ధనిక అనే భేదం ఉండకూడదని, ప్రతిభ కలిగిన ప్రతి ఒక్కరూ విద్యారంగంలో రాణిస్తూనే మరోవైపు వారి కుటుంబ ఎదుగుదలకు మూలస్తంభంగా నిలవాల్సిన అవసరం ఉందన్నారు. లయన్స్ క్లబ్ ద్వారా గత 10 సంవత్సరాల కాలంలో ఆపదలో ఉన్న ఎంతోమందికి ఇప్పటికే అనేక హితోదిక సహాయ సహకారాలు అందించడం స్ఫూర్తిదాయకమన్నారు. నిరుపేదలకు చేయూతనందించడమే లయన్స్ క్లబ్ ప్రధాన లక్ష్యమని, ఆ దిశగానే ఇప్పటికే ఎన్నో కార్యక్రమాలను చేపట్టి పూర్తి చేయడం జరిగిందన్నారు. ఇక ముందు కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలను మరిన్ని చేపడతామని, లయన్స్ క్లబ్ అంటేనే సేవా కార్యక్రమాలకు చిరునామా అని కొండా విజయ్ కుమార్ అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో ఎస్బిఐ బ్యాంక్ అధికారులు అశోక్, అన్నె సందీప్, లయన్స్ క్లబ్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ప్రధాని అటల్ బిహారి వాజ్ పెయ్ సేవలు చిరస్మరణీయమని



- మున్సిపల్ అధ్యక్షులు అత్తెల్లి అనంత్ రెడ్డి

**చేవెళ్ల, ఆగస్టు 16 (జనంసాక్షి):** మాజీ ప్రధాని అటల్ బిహారి వాజ్ పెయ్ సేవలు చిరస్మరణీయమని బీజేపీ చేవెళ్ల మున్సిపల్ అధ్యక్షులు అత్తెల్లి అనంత్ రెడ్డి పేర్కొన్నారు. భారతదేశ మాజీ ప్రధాన మంత్రి స్వర్గీయ అటల్ బిహారి వాజ్పేయి వర్ధంతిని పురస్కరించుకుని చేవెళ్ల పట్టణ కేంద్రంలో భాజపా ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... వాజ్పేయి భారత ప్రజాస్వామ్యాన్ని మరింత బలపరిచిన దూరదృష్టి గల నాయకుడు. ఆయన దేశభక్తి, కవిత్వం, ప్రసంగాలలోతు ప్రజలకు ఎప్పటికీ ప్రేరణ. దేశ అభివృద్ధి, సుశాసనానికి ఆయన చేసిన కృషి చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ప్రధానిగా ఉన్న సమయంలో తీసుకున్న అనేక నిర్ణయాలు సుస్థిర ఆర్థిక విధానాలు. అంతర్జాతీయ వేదికలపై భారత ప్రతిష్టను పెంచిన ఆయన కృషి మరువలేనిదని వివరించారు. ఈ కార్యక్రమంలో భాజపా నాయకులు కుంచం శ్రీనివాస్, జై శంకర్, పత్తి సత్యనారాయణ, కృష్ణా రెడ్డి, అశోక్, రాజు, పిసరి శ్రీకాంత్ రెడ్డి, ప్రవీణ్ కుమార్ రెడ్డి, , గణేష్, భార్గవ్ రెడ్డి, ప్రకాష్, కరుణాకర్, పాగా వెంకటేష్, చాకలి శ్రీనివాస్, రవి, లక్ష్మీనారాయణ. బండారి చంద్రశేఖర్రెడ్డి, జయసింహ రెడ్డి తదితరులున్నారు.

# ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమంలో జోడెడ్లలా ముందుకు వెళ్తుంది

- పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క



**చేవెళ్ల, ఆగస్టు 16 (జనంసాక్షి):** ప్రభుత్వం, అభివృద్ధి సంక్షేమంలో జోడెడ్లలా ముందుకు తీసుకెళ్తోందని పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క తెలిపారు. శనివారం చేవెళ్ల మండలం ముడిమ్యాల నుంచి మల్కాపుర్ వరకు రూ. 3.35 కోట్లతో చేపట్టిన బీటీ రోడ్డుకు ఎస్సీ, మైనార్టీ, ట్రైబల్ వెల్ఫేర్ మంత్రి అడ్లూరి లక్ష్మణ్, ప్రభుత్వ చీఫ్విప్ పట్నం మహేందర్ రెడ్డి, ఎమ్మెల్యే కాలే యాదయ్యతో కలిసి శంకుస్థాపన చేశారు. అనంతరం చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలో మెయిన్ రోడ్డు నుంచి గ్రామానికి రూ. 1.30 కోట్లతో నిర్మించిన సీసీ రోడ్డును ప్రారంభించారు. తర్వాత తంగడపల్లి గ్రామంలో అభయాంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవంలో పాల్గొని పూజలు నిర్వహించారు. అంతకుముందు చేవెళ్ల పట్టణంలో మంత్రి సీతక్క మాట్లాడుతూ...రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఇందిరమ్మ ప్రజా పాలన అందిస్తున్నామని తెలిపారు. గ్రామాలకు బీటీ, సీసీ రోడ్ల వేయడంతో పాటు ఇన్ ఫ్రాస్ట్రక్చర్ డెవలప్ చేస్తున్నామన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక చాలా రోడ్లు మంజూరు చేశామని, ఇందులో కొన్ని మోడల్ రోడ్స్ కాగా, కొన్నింటికి డైరెక్ట్ గా నిధులు కేటాయిస్తున్నామని వెల్లడించారు. చాలా వరకు టెండర్లు పూర్తయినా వర్షాకాలం కావడంతో పనుల్లో కొంచెం జాప్యం జరుగుతుందన్నారు. ఎమ్మెల్యే యాదయ్య సూచన మేరకు మరిన్ని రోడ్లు, బ్రిడ్జిలు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. చేవెళ్ల నియోజకవర్గం అభివృద్ధి కోసమే ఎమ్మెల్యే యాదయ్య సొంత గూటికి వచ్చారని అన్నారు. గతంలో బీఆర్ఎస్‌లో ఉన్నప్పుడు ఎలాంటి అభివృద్ధి జరగలేదన్నారు. ఫైనాన్స్ మినిస్టర్ తో మాట్లాడి త్వరలో కాంట్రాక్టర్లకు పెండింగ్ నిధులు విడుదల చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా గ్రంథాలయం చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు మెంబర్ చింపుల సత్యనారాయణ రెడ్డి, మల్గారి జనార్ధన్ రెడ్డి, సున్నపు వసంతం, షాబాద్ దర్శన్, చేవెళ్ల, డీసీసీ ఉపాధ్యక్షుడు బండారి ఆగి రెడ్డి, ముడిమ్యాల పీఏసీఎస్ చైర్మన్ లు దేవర వెంకట రెడ్డి, గోనె ప్రతాప్ రెడ్డి, చేవెళ్ల మార్కెట్ కమిటీ చైర్మన్ పెంటయ్య గౌడ్, నాయకులు మర్పల్లి కృష్ణారెడ్డి, గోనె శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ మహిళ నాయకురాలు మాజి సర్పంచ్ శైలజఆగి రెడ్డి, సమతావెంకట్ రెడ్డి, గోనె సరితా రెడ్డి, మాజి సర్పంచ్ లు పడాల ప్రభాకర్, దావల్గారి గోపాల్ రెడ్డి, రామచంద్రయ్య గౌడ్, మధుసూధన్ గుప్తా, మున్సిపల్ పట్టణ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, పడాల రాములు, మండల బీసీ సెల్ అధ్యక్షుడు సూర్యపేట శ్రీనివాస్ గౌడ్, సాయినాథ, పడాల జనార్ధన్, పాండు, రాంచంద్రయ్య, నరేందర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇంటి పరిశుభ్రతను పాటించవలెను



**దోమ ఆగస్ట్ 16 (జనంసాక్షి):** వికారాబాద్ జిల్లా పరిగి నియోజకవర్గం దోమ మండల పరిధిలోని రాకోండ గ్రామంలో ఆశా వర్కర్ మరియు ఏఎన్ఎం గ్రామంలో ప్రతి ఇల్లు తిరిగి ఎవరికైనా జ్వరం, దగ్గు, జలుబు, ఏమి రోగాలు ఉన్న ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఏఎన్ఎం సత్య అనసూయ మాట్లాడుతూ వర్ష కాలంలో మీ ఇంటి పరిసరాలను శుభ్రపరుచుకోవాలని అపరిశుభ్రంగా ఉంటే జ్వరాలు వంటి రోగాల వస్తాయని తెలిపారు, వర్షాకాలంలో గోరువెచ్చని నీరు త్రాగాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం సత్య అనసూయ, ఆశ వర్కర్ చాపల సునీత పాల్గొన్నారు.

## ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు



**శామీర్‌పేట (జనంసాక్షి):** శ్రీ కృష్ణాష్టమి వేడుకలు కన్నుల పండుగ జరుపు కున్నారు. ఉమ్మడి శామీర్ పేట మండలంలో శనివారం వివిధ గ్రామాలలో కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఉదయాన్నే ఆయా గ్రామాల్లో ఆలయాలకు వెళ్లి ప్రత్యేక పూజలు చేశారు. ఇళ్ళ ముందు పాదాలను వేసుకున్నారు. చిన్నారులకు చిన్ని కృష్ణుడు వేషధారణలు వేసి ఆనందోత్స వాలతో జరుపుకున్నారు.


# సిపిఐ పార్టీ జిల్లా మహాసభలకు తరలిన నాయకులు

- సిపిఐ పార్టీ జిల్లా మహాసభలలో గంటి సురేష్ కు కార్యవర్గంలో చోటు
- కార్యవర్గంలో చోటు కల్పించిన జిల్లా, రాష్ట్ర నాయకత్వానికి ధన్యవాదాలు



**కొడంగల్ ,ఆగస్టు 16 (జనంసాక్షి):** సిపిఐ పార్టీ జిల్లా మహాసభలు శనివారం తాండూర్ పట్టణంలోని సమ్మద్ ఫంక్షన్ హాల్ లో సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి విజయలక్ష్మి పండిట్ ఆధ్వర్యంలో మహాసభలను నిర్వహించారు, జిల్లా మహాసభల కార్యక్రమానికి కోడంగల్ నియోజకవర్గం నుండి గంటి సురేష్ కుమార్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున కార్యకర్తలు తరలివెళ్లారు, ఈ సందర్భంగా సిపిఐ నియోజకవర్గ నాయకులు గంటి సురేష్ కుమార్ మాట్లాడుతూ సిపిఐ జిల్లా మహాసభలలో గత కార్యక్రమల సమీక్ష తో పాటు భవిష్యత్ కార్యచరణ రూపొందించు కోవడం తోపాటు నూతన కమిటీ ఏర్పాటుకు జిల్లా మహాసభలు నిర్వహించినట్లు తెలిపారు, జిల్లా మహాసభలలో జిల్లా కార్యవర్గ సభ్యులుగా గంటి సురేష్ కుమార్ ఎన్నికైనట్లు తెలిపారు. జిల్లా మహాసభలకు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం ఎమ్మెల్యే కూనమనేని సాంబశివరావు, సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యురాలు పాషా పద్మ హాజరైనట్లు తెలిపారు, సిపిఐ జిల్లా కార్యవర్గంలో చోటు కల్పించిన సిపిఐ పార్టీ జిల్లా నాయకత్వానికి, రాష్ట్ర నాయకత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు, నాపై నమ్మకం ఉంచి కార్యవర్గంలో చోటు కల్పించిన వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా పార్టీ ఎదుగుదలకు కృషి చేస్తానన్నారు, ఈ కార్యక్రమంలో సావిత్ర. ఆశమ్మ.శైలజ. అంజమ్మ. అనిత. బాబు. శంకర్ నాయక్. అశోక్. హుస్సేన్. బాబ్యానాయక్.గోవిందు. లాలయ్య.హనుమంతు. శామప్ప , మల్కప్ప, రాజు నాయక్ ,తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణాష్టమి వేడుకల్లో ఆకట్టుకున్న చిన్నారులు



**రాజేంద్రనగర్,ఆగస్టు16(జనంసాక్షి):** శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా చిన్ని కృష్ణుని వేషధారణలో తల్లిదండ్రులు మురిసిపోయారు. కృష్ణుని వేషధారణలో అబ్బాయిలు గోపిక వేషధారణలో అమ్మాయిలు అలం కరణలో ఆకట్టుకున్నారు.